

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

## సంపాదకీయం

రాజ్యాంగ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 26 న ఘనంగా నిర్వహిస్తారు. గణతంత్ర దినోత్సవం ను జనవరి 26 న ఘనంగా నిర్వహిస్తారు. ఎందరో సమర యోధుల త్యాగ ఫలం నేటి మన స్వాతంత్ర్యము మరియు గణతంత్ర దినోత్సవం. 1950 జనవరి 26 న భారత్ ప్రభుత్వ చట్టానికి బదులు భారత రాజ్యాంగా దేశ పరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అని అంటారు. గణతంత్ర రాజ్యం అంటే ప్రజలే ప్రభుత్వము. ప్రభుత్వమే ప్రజలు అని అర్థం కాగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు మేధావులు ఎన్ని దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు. ఎన్ని రకాల అంశాలతో చాలా కాలం పాటు రాజ్యాంగ నిర్మాణకు కృషి చేసి రూపొందించారు. జనవరి 26 న తేదీన అమలులోకి తీసుకు రావడంతో దాన్ని రిపబ్లిక్ నేషన గా పరిగణిస్తారు. రాజ్యాంగాన్ని రూపొందించేందుకు డా॥ బి. ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. 2 సం॥ 11 నెలల 18 రోజుల సమయానికి రాజ్యాంగం రూపొందింది. 1949 నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకున్నప్పటికి దాన్ని అమలు చేయలేదు. కొన్ని మార్పులు చేర్పులు చేసుకొని జనవరి 26వ తేదీన అమలులోకి తెచ్చారు.

జి. భాగ్యవేణి
తెలుగు అధ్యాపకులు

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

## సిబ్బంది

గౌరవ సంపాదకులు :- డా॥ డి. ఉమారాణి, ప్రిన్సిపాల్

ప్రధాన సంపాదకులు :- డి. భాగ్య వేణి , తెలుగు అధ్యా...

ఉప సంపాదకులు :- కు. ఎ. వీర కుమారి, అర్థ శాస్త్ర...

ముఖ పత్ర అలంకరణ :- ఎమ్. సత్య రాఘవేంద్ర I B.Com C...
2023 - 24 Bat...

ఎంబ్లం సృజన :- బి. బి. దయాకర్ III బి. కామ్
2021 - 22 Batch కంప్యూ...

## విషయ సూచిక

| క్రమసంఖ్య | అంశం పేరు | రచయిత పేరు | పుటలు |
|---|---|---|---|
| 1. | భారత దేశ సైనిక దినోత్సవం (ఇండియన్ ఆర్మీ డే) | ఎమ్. స్రవంతి III B.Voc, ఆక్వా | 1-2 |
| 2. | గీతా కళ్యాణం | బి. భాను ప్రకాష్ I బి. కామ్(C) | 3-6 |
| 3. | స్వామి వివేకానంద | ఆర్. బాలమురళీకృష్ణ I బి. ఎ | 7-1.. |
| 4. | సుభాష్ చంద్ర బోస్ - జీవిత చరిత్ర | చెన్ను నాగ ప్రవీణ్ I బి. యస్సీ | 13- |
| 5. | గణతంత్ర దినోత్సవం - విశేషాలు | జే. ఆర్. ఎన్. వి అక్షిత I బి. కామ్ (జనరల్) | 21-2.. |
| 6. | మహాత్మా గాంధీ | డి. పవన కుమార్ III బి. యస్సీ | 25- |

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# భారతదేశ సైనిక దినోత్సవం
## ( ఇండియన్ ఆర్మీ డే )

M. Sravanthi
III B.VOC Aquaculture

దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలను స్మరిస్తూ ప్రతి సంవత్సరం జనవరి 15న ఇండియన్ ఆర్మీ డేను నిర్వహిస్తారు. KM కరియప్ప 1949 జనవరి 15న చివరి బ్రిటిష్ కమాండర్-ఇన్-చీఫ్ ఆఫ్ ఇండియా ఆ రోజున తన రాజ్యాధికార బాధ్యతల్లో జనరల్ సర్ FRR బుచర్ నుండి భారత సైన్యానికి నాయకత్వం వహించడానికి గుర్తుగా చేసుకోవడానికి ఈ రోజున ఆర్మీడే జరుపుకుంటారు. తొలి మొదటి భారతీయ కమాండర్-ఇన్ చీఫ్. సంస్థలో భారత సైనిక దళం, 1.4 మిలియన్లకు పైగా క్రియాశీల సిబ్బంది బలంతో ఇది ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద స్వచ్ఛంద సైన్యాన్ని కలిగి ఉంది. సైన్యం యొక్క ప్రధాన లక్ష్యం దేశం యొక్క సరిహద్దులను రక్షించడం అలాగే సంక్షోభాలలో సైన్యం ప్రకృతి విపత్తుల సమయంలో సహాయాన్ని కూడా చేస్తుంది. ముఖ్యంగా కాశ్మీర్ మరియు ఈశాన్య భారత దేశంలోని తిరుగుబాటులకు వ్యతిరేకంగా. ప్రపంచ సైనిక శక్తి ర్యాంకింగ్స్ లో భారత దేశం నాల్గవ స్థానంలో ఉంది.

ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రెసిడెన్సీ సైన్యాలు 1776 లో కోల్‌కతాలో ఇండియన్ ఆర్మీ ఏర్పడింది. ప్రాణాలను సైతం లెక్క చేయక నెలల తరబడి కుటుంబాలకు దూరంగా ఉండి దేశ సేవకు జీవితాన్ని అంకితం చేసే జవాన్ల త్యాగం ఎంతో వెలకట్టలేనిది.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

లోగో పైన రక్షణ సేనగాని ముందుగా గుర్తింపు పొందినది ఇండియన్ ఆర్మీనా. భారత సైన్యానికున్న ధైర్య(కమాండ్, పరాక్రమ లక్షణాలను గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం జనవరి 15న ఆర్మీడేను నిర్వహిస్తారు.

సియాచిన్ గ్లేసియర్ ప్రపంచంలోనే అతిఎత్తైన యుద్ధ భూమి ఇది సముద్రమట్టానికి ఇరవైవేల అడుగుల ఎత్తులో ఉంది. ఇది భారతసైన్యం ఆధీనంలోనిది.

హిమాలయాలలోని (రాస్, సురు నదుల మధ్య) ఉన్న బెయిలీ వంతెన ప్రపంచంలోనే అతిపెద్ద వంతెన. దీనిని 1982 లో భారతసైన్యం నిర్మించింది.

అమెరికా, చైనాల తర్వాత భారతసైన్యం ప్రపంచంలో మూడవ అతిపెద్ద సైనికబలగం

భారత సైన్యం 1970, 1990లో రెండు పరీక్షలను నిర్వహించింది.

కేరళలోని ఎడిసుల నాయక ఆకారంలో మొత్తం ఆసియాలోని అతిపెద్ద కేంద్రం.

భారతసైన్యంలో అశ్వికదళం కూడా ఉంది. ప్రపంచంలోనే ఇలాంటి రెజిమెంట్లు మూడు మాత్రమే ఉన్నాయి.

1971 డిసెంబర్ లో భారత్-పాకిస్తాన్ యుద్ధం జరిగిన లోంగేవాలా యుద్ధంలో కేవలం ఇద్దరు సైనికులు మాత్రమే మరణించారు. ఈ యుద్ధ నేపథ్యంలో బాలీవుడ్ సినిమా బోర్డర్ రూపొందింది.

ఇండియన్ ఆర్మీ ప్రపంచంలోనే అతి పెద్ద వాలంటరీ ఆర్మీ భారత ఆర్మీ ప్రపంచంలోనే అధిక సంఖ్యలో సైనికులను కలిగిఉంది.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

Roll: 06 I B com(G)

భోగి రోజున గోదా కళ్యాణం నిర్వహించటం సాంప్రదాయంగా వస్తున్న నేపథ్యంలో 'గోదా కళ్యాణం' విశిష్టత గురించి ప్రత్యేక కథనం

విల్లిపుత్తూరు గ్రామంలో గోదాదేవి శ్రీ భట్టనాధుడను విష్ణుభక్తుడు పూలవనంలో లభించిన కుమార్తె. భట్టనాధుడు విష్ణువు చిత్రము నందు ధరింపచేసుకొన్నాడు కనుక ఆయనను విష్ణు చిత్తుడని పిలిచేవాడు. అతనికి లభించిన బాలికకు కోదై, గోదా అని నామకరణం చేసి భార్యభర్తలను ఇద్దరు ముద్దుగా పెంచుకున్నారు. విష్ణుచిత్తుడు నిత్యము విష్ణుదేవాలయమునకు పూలను భగవత్ కైంకర్యమునకు తీసుకొని వెళ్ళి సేవించుకునేవాడు. అతను సిద్ధం చేసుకున్న పూవులను, పూల మాలలను ముందుగా గోదా అలంకరించుకొని, తిరిగి తండ్రి దేవాలయమునకు వెళ్ళే సమయంలో యథాస్థానంలో ఉంచేది. ప్రతి రోజు గోదాదేవి ధరించిన మాలతో స్వామికి అలంకరించటం జరుగుతుంది. ఒక రోజు విష్ణుచిత్తుడు పూవుల మధ్య ఒక కేశమును గమనించి, దానిని స్వామికి అలంకరించటం జరుగుతుంది. తరువాత విషయము తెలుసుకొని, స్వామికి తన కుమార్తె చే తన కుమార్తె చేసిన అపచారము మన్నించమని కోరతాడు. స్వామి వారు స్వప్నమునందు విష్ణు చిత్తునకు సాక్షాత్కరించి గోదా చేసిన అపరాధం కాదని, ఆమె ధరించిన మాల తనకు సమర్పించమని తెలియచేస్తారు. ఆ తరువాత గోదాదేవి ధరించిన మాలను. కోసము వలన తప్పు జరిగిందని ఇది సన్నిదాళ్వారుల రచించిన నాలాయిర దివ్య ప్రబంధం లో ఒక ముఖ్య భాగం.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

తమిళ సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న మొదటి మహిళ పాశురాలు. తిరుప్పావై ముక్తి మార్గ ఉద్దేశ్యమును తెలియ చేస్తాయి. చిత్తశుద్ధితో ప్రార్థిస్తే వానలు కురిసి, భగవంతుని అనుగ్రహము ఉంటుంది. ఆ తరువాత భూదేవి అవతారమైన గోదాదేవి రంగనాథుని వివాహం చేసుకొనుట సమంజసత స్పష్టం చేయుగా స్వామివారి ఆదేశ అనుసారం మానవ కాంతైన గోదాదేవిని, విగ్రహరూపంలో వున్న విష్ణుమూర్తి రంగనాథునికి వివాహం జరిపించాడు విష్ణుచిత్తుడు. వివాహం జరిపించుకున్న గోదాదేవి రంగనాథునిలో ఐక్యమవ్వటం చూసి విచారిస్తు విష్ణుచిత్తునకు సోపదేశం చేసి మాయను ముక్తిని స్వామివారు ప్రసాదిస్తారు. ఫలితముగా గోదాదేవి భోగి రోజు సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన రోజున వైభవముగా రంగనాథుని కళ్యాణం జరిగెను. గోదాదేవి ప్రభాత రచన సమయంలో రచించిన తిరుప్పావై ముప్పై పాశుర ప్రాశస్త్యంబుచేత, ఆ పత్రము చేసి కన్యలు మన హిందువ సంప్రదాయం పద్ధతిలో వరునితో పాణిగ్రహణం పొందవచ్చు. గోదాదేవి నిత్యం తాను ధరించిన మాల స్వామికి ధరింప చేసేది కనుక ఆముక్తమాల్య కూడా పిలవబడుతుంది. నామాంతరము కోడై చూడిక్కొడుత్త నాచ్చియారు. ఆండాళ్, ఆముక్తమాల్యద ఆమె జన్మస్థలం శ్రీరంగం. ఆమె నల సంవత్సరం, కర్కాటక మాసం నక్షత్రము, ఆషాఢ శుద్ధ చతుర్దశి రోజు సుమారు క్రీ.శ 776 భూదేవి అంశతో జన్మించినది అంటారు

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# * స్వామి వివేకానంద *

NAME:- R. Bala Murali Krishna.

Class :- Ist BA [Eco].

Topic :- స్వామి వివేకానంద.

స్వామి వివేకానంద జనవరి 12, 1863 సం॥లో జన్మించినాడు వేదాంత, యోగశాస్త్ర శాస్త్రములలో సమాజము పై అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు ఇతని పూర్వనామం నరేంద్రనాథ్ దత్తా. కలకత్తా లోని ఒక కులీన బెంగాలీ కాయస్థ కుటుంబంలో జన్మించాడు. వివేకానంద చిన్నప్పటి నుండి ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపారు. సుసంపన్నంగా విరాజిల్ల వలసిన మన దేశం బ్రిటిష్ వారి కబంధహస్తాల్లో నలిగిపోతున్న రోజులు అవి. భారతీయులంతా నిరాశ నిస్పృహల చీకట్లో బ్రతుకుతున్న కాలమది. అదిగో అలాంటి సమయంలో సూర్యుడు సరికొత్త రూపంలో కలకత్తాలో ఉదయించాడు. భయమంటే తెలియని కళ్ళు, తేజస్సుతో నిండిపోయిన ముఖం, గంభీరమైనటువంటి గొంతు, బలిష్ఠమైన శరీరం దేశభక్తికి నిలువెత్తు రూపం అయినే స్వామి వివేకానంద. కుల, మత, జాతి, లింగ, భేదాలు

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

లేకుండా ప్రతి ఒక్కరికి ఆదర్శం. ఇండియాలోని యువశక్తి
రోల్ మోడల్. భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మి
నాయకులు, దేశ భక్తుడు, మాటలతో మంత్రముగ్ధులను చే
గొప్ప వక్త. బ్రతికింది కేవలం 39 సం॥లలే కానీ మరో 10
సం॥లు గడిచిన కూడ చెరిగిపోని ముద్ర వేసారు. అలాంటి
మహనీయుడు గురించి, ఆయన జీవితంలో ఎదురొన్న కష్టాలు
గురించి, భారతదేశపు గొప్పతనన్ని ప్రపంచమంత ఎలా చాటా
ఇప్పుడు తెలుసుకుందాం.

స్వామి వివేకానంద 1863 సం॥ జనవరి 12
మకర సంక్రాంతి రోజున బెంగాల్‌లో జన్మించాడు. ఆయన త
న్యాయవాదిగా పనిచేసారు. వివేకానందుడి చిన్ననాటి పేరు నరే
నాథ్ దత్తా. 1871లో తన 8వ ఏటా నరేంద్రుడు ఈశ్వర
చంద్ర విద్యా సాగర్ మెట్రో పాలిటన్ పాఠశాలలో చేరాడు.
చిన్న వయసులోనే ఎన్నో పాశ్చాత్య పాఠశాలలో చేరాడు.
చిన్న వయసులోనే నవలలు, శాస్త్ర గ్రంథాలు, చరిత్రలు అనే
మతాల గ్రంథాలు చదివేశాడు. అసలు ఇంత చిన్న వయ
అది ఎలా సాధ్యం అయ్యింది అని అడగగా స్వామి వివేకాన
ఇలా అన్నారు.........

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

నేను ఒకే పేరా మొత్తం చదవను పేరాలోని మొదటి మరియు చివరి లైన్లు చదివితే చాలు పేరా మొత్తం అర్థమవుతుంది.

స్వామి వివేకానంద సూక్తులు:-

అంతే నరేంద్రుడు ఎక్కడో చదివాడు కాబట్టి లేదా ఎవరో చెప్పారు కాబట్టి దేనిని సులువుగా నమ్మేవాడు కాదు. తనకు తానుగా ప్రత్యక్షంగా అనుభూతి చెందితే తప్ప దేనిని నమ్మే వాడు కాదు. తనకు తాను ప్రత్యక్షంగా అనుభూతి చెందితే తప్ప దేనిని నమ్మడు అప్పుడు నరేంద్రుడు అంతే నాకు కూడా దేవుడిని చూపించండి. అంటాడు. అప్పుడు రామకృష్ణులు ఆయన కాలును మెల్లగా నరేంద్రుడి ఒడిలో ఉంచారు. మరుక్షణం నరేంద్రుడికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఆయనకేదో అయిపోతున్నట్లుగా అనిపించసాగింది. ఏమి చేస్తున్నారు? నా తల్లిదండ్రులు ఇంకా బతికే ఉన్నారు. నేను మళ్ళీ వారి దగ్గరకు వెళ్ళాలి. అని అంటాడు. అప్పుడు రామకృష్ణుల వారు చిరునవ్వు నవ్వుతూ ఈ రోజుకిది చాలు అని చెప్పి తన కాలును వెనక్కి తీసుకున్నారు. ఇలా రామకృష్ణుల సన్నిధిలో ఎన్నో అద్భుతాలను నరేంద్రుడు చూశాడు.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

దీనితో నరేంద్రుడు ఆయనెప్పుడు పరమహంసకు శిష్యుడిగా మా
చేరాడు. ఆయన దగ్గర నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నా
లా చదువుకుంటూనే మెల్లగా సన్యాస మార్గంలో నడిచా
1884 లో బి.ఎ పాస్ అయిన సందర్భంగా స్నేహితులతో క
పార్టీ చేసుకుంటున్న సమయంలో ఉన్నట్టుండి నరేంద్రు
తండ్రి గారు మరణించారనే వార్త తెలుస్తుంది. తండ్రి మ
కుటుంబం పేదరికంలోనికి వెళ్ళిపోయింది.

అప్పులిచ్చిన వాళ్ళు, వాళ్ళ దగ్గరి బంధువులు కలిసి
నరేంద్రుడి ఆస్తులను లాక్కెళ్ళారు. ఇంట్లో తినడానికి తిండి ఉ
ండేది కాదు. తల్లిని, చెల్లెళ్ళకు, తమ్ముళ్ళకు తిండి పె
డం కోసం ఉద్యోగం కోసం వెతుకుతూ ఉండేవాడు.
ఇంటికి వచ్చిన తరువాత తాను స్నేహితుల ఇంట్లో
తిన్నానని అబద్ధం చెప్పి తన కోసం ఉంచిన ఆహారాన్ని
చెల్లెలకు ఇచ్చేవాడు. ఉద్యోగం కోసం రోడ్లమీద తిరుగు
కళ్ళు తిరిగి రోడ్డు మీద పడిపోయేవాడు.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపిన వారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశం ఆయన పుట్టినరోజు జనవరి 12 ను "నేషనల్ యూత్" గా జరుపుకుంటాము. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు. భయ భ్రాంతులకు గురైనప్పుడు, మనసు చెడు మార్గాల వైపు మళ్ళి ఏమి చెయ్యాలో తెలియక తోచని పరిస్థితులలో ఉన్నప్పుడు ఒక్కసారి స్వామి వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు. సూక్తులు చదవండి. వివేకానందుడు ఈ యుగ పురుషుడు మన గుండెల్లో ఎప్పటికి నిలిచే ఉంటారు.

మన కళాశాల గేట్ దగ్గర స్వామి వివేకానంద విగ్రహం ఉండటం ఆనందదాయకం. నేటి యువతకు ఆయనే స్ఫూర్తి ప్రదాత

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

చెన్ను నాగ ప్రవీణ్

# సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర

Ist B.S.C

**జననం:-** జనవరి 23, 1897 కటక్ ఒరిస్సా

**మరణం:-** ఆగష్టు 18, 1945 తైవాన్ (అని భావిస్తున్నారు.)

**ప్రసిద్ధులు:-** భారత జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖుడు భారత జాతీయ సైన్యాధినేత.

**తల్లిదండ్రులు:-** జానకీ నాథ్ బోస్, ప్రభావతి దేవి.

**జీవిత భాగస్వామి:-** ఎమిలీ షెంకెల్.

**పిల్లలు:-** అనిత.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ (జనవరి 23, 1897 - ఆగష్టు 18, 1945) గొప్ప స్వాతంత్ర్య పోరాటయోధుడు. ఒక వైపు గాంధీజీ, నెహ్రూ మొదలైన నాయకులందరూ అహింసా దంతోనే స్వరాజ్యం సాధించవచ్చు. అని నమ్మి పోరాటం సాగిస్తుంటే సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి ఆచరణలో పెట్టిన మహానాయకుడు సుభాష్ చంద్రబోస్ మరణంపై ఇప్పటికి భిన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు

గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాలు ఉండటం వలన భారత జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షుడిగా రెండు సార్లు ఎన్నికైనా ఆ పదవికి సుభాష్ చంద్రబోస్

రాజీనామా చేసాడు. గాంధీ యొక్క అహింసావాదం
మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరాటం
కూడా ముఖ్యమని సుభాష్ చంద్రబోస్ భావన. స్వతంత్రంగా
ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని
స్థాపించాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులను దెబ్బ
తీయటానికి ఇది ఒక సువర్ణావకాశంగా సుభాష్ చంద్రబోస్
భావించాడు. యుద్ధం కాగానే తరువాత ఆంగ్లేయులపై పోరాడట
నకు సైనికుల ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ మరియు
జపాన్ దేశాలలో పర్యటించాడు. జపాన్ సహాయంతో భారత
యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు మరియు సైనికులతో
భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసాడు. జపాన్
ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక సహకారాలతో ఆజాద్
హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పరచాడు

సుభాష్ చంద్రబోస్ రాజకీయ అభిప్రాయాలు, జర్మనీ
మరియు జపాన్‌తో అతని మైత్రీత్వంపై చరిత్రకారుల్లో
భిన్న అభిప్రాయాలు ఉన్నాయి. కొందరు వాటిని విమర్శిస్తే,
మరి కొందరు వాస్తవ దృష్టితో చేసిన ప్రయత్నాలుగా
సుభాష్ చంద్రబోస్ ను అభిమానిస్తారు. అతని జీవితం లాగే
మరణం కూడా వివాదాస్పదమైంది. 1945 ఆగస్టు 18 లో తైవాన్‌లో
జరిగిన విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ మరణించాడని
ప్రకటించినప్పటికీ, సుభాష్ చంద్రబోస్ ప్రమాదం నుండి

బహుశా అక్కడే వెళ్ళాడని చాలామంది నమ్ముతారు.

బాల్యం. విద్యాభ్యాసం:-

సుభాష్ చంద్రబోస్ 1897 లో, భారతదేశంలోని ఒడిశాలోని కటక్ అనే పట్టణంలో జన్మించాడు. అతని తండ్రి జానకీనాథ్ సుభాష్ చంద్రబోస్ లాయరు. తల్లి పేరు ప్రభావతి దేవి. సుభాష్ చంద్రబోస్ విద్యాభ్యాసం కటక్ లోని రావెన్షా కాలేజియేట్ స్కూల్ లోను. కలకత్తాలోని ప్రెసిడెన్సీ చర్చి కాలేజీలోను, ఫోర్ట్ విలియమ్ కాలేజీలోను, ఆపై కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ UK యూనివర్సిటీలోను సాగింది.

1920 సంవత్సరంలో సుభాష్ చంద్రబోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలో నాలుగవ ర్యాంకు సాధించాడు. ఇంగ్లీషులో అత్యధిక మార్కులు వచ్చాయి. కానీ 1921 ఏప్రిల్లో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత సంగ్రామంలో పాల్గొన్నాడు. భారత జాతీయ కాంగ్రెస్లో చేరి యువజన విభాగంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు.

సుభాష్ చంద్రబోస్ భారత జాతీయ కాంగ్రెస్ లో:-

సహాయ నిరాకరణోద్యమం సమయంలో మహాత్మాగాంధీ సుభాష్ చంద్రబోసును కలకత్తా పంపాడు. అక్కడ చిత్తరంజన్ దాస్ తో కలిసి సుభాష్ చంద్రబోస్ బెంగాల్ లో ఉద్యమం నిర్వహించాడు. 1937 Dec 26 న సుభాష్ చంద్రబోస్ వియన్నా

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

షెంకెల్ అనే ఆమెను ప్రేమించి వివాహం చేసుకున్నారు.
వారికి 1942 లో అనిత అనే కూతురు పుట్టింది.

1938 లో గాంధీ అభిరుచికి వ్యతిరేకంగా సుభాష్ చంద్రబోస్ భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. సుభాష్ చంద్రబోస్ చేతిలో పట్టాభి సీతారామయ్య ఓడిపోవడం తన ఓటమిగా గాంధీ భావించారు. ఇలా పార్టీలో ఏర్పడిన నాయకత్వ సంక్షోభం వల్లన సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ నుండి వైదొలగారు. వేరే మార్గం లేని సుభాష్ చంద్రబోస్ " అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ " అనే పార్టీని స్థాపించారు.

దేశం వదిలి అజ్ఞాతంలోకి :-

బ్రిటిష్ ప్రభుత్వం విశిష్టంగా కాంగ్రెస్‌ను సంప్రదించక ఉండా భారతదేశం తరపున యుద్ధాన్ని ప్రకటించింది. అప్పటి బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ లిన్‌లిత్‌గో నిర్ణయం పట్ల సుభాష్ చంద్రబోస్ పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు ప్రారంభించారు. బ్రిటిష్ ప్రభుత్వం ఆయనని జైలులో పెట్టింది. తర్వాత విడుదల చేసింది. కాని ఆయని ? ఇంటిని పర్యవేక్షణలో ఉంచింది. పఠాన్ వేషం వేసుకొని తన మేనల్లుడుతో ఇంటి నుండి తప్పించుకున్నారు. ముందుగా పెషావర్ చేరుకొని అక్కడ నుండి మియా అక్బర్ షా, భగారామ్ తల, సహకారంతో ఆఫ్ఘనిస్తాన్ లోంచి కాబూల్ ద్వారా ప్రయాణించి సోవియట్

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

మానియన్ సహాయాన్ని చేస్తున్నారు. తన శత్రువులు రెండూ అయిన ఇరు రాజ్యాల సహకారంతో సుభాష్ చంద్రబోస్ తప్పించుకున్నాడని తెలియగానే అతనిని, జర్మనీ చేరకముందే చంపేయాలని బ్రిటీష్ ప్రభుత్వం తన రహస్య ఏజెంట్లను నియమించింది.

జర్మనీలో :-

ఇలా భారతదేశం నుండి ఆఫ్ఘనిస్తాన్ ఆఫ్రికా నుండి రష్యా! ఆఫ్రికా నుండి ఇటలీ మీదుగా జర్మనీ చేరుకున్న సుభాష్ చంద్రబోస్ జర్మనీల సహకారంతో ఆజాద్ హింద్ రేడియో మొదలుపెట్టి ప్రసారాలు మొదలుపెట్టారు.

స్వాతంత్ర్యంలో సుభాష్ చంద్రబోస్ ప్రణాళిక :-

రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటీష్ వారు తమ యుద్ధ సమస్యలు తీరినాక దేశానికి స్వాతంత్ర్యం ఇస్తారని గాంధీ, నెహ్రూ వంటి నాయకులు భావించారు. అయితే రెండవ ప్రపంచ యుద్ధంలో తల మునకలుగా ఉన్న బ్రిటీష్ వారి పరిస్థితిని అవకాశంగా తీసుకొని త్వరగా స్వాతంత్ర్యాన్ని సంపాదించాలని సుభాష్ చంద్రబోస్ బలంగా వాదించాడు. సుభాష్ చంద్రబోస్ ఆలోచనలపై ఇటాలియన్ రాజనీతిజ్ఞుల గారిబాల్డి మరియు మాజినీ ప్రభావం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశం ముస్తఫా కెమాల్ పాషా అతాతుర్క్ నాయకత్వంలోని టర్కీ దేశం లాగా కనీసం రెండు దశాబ్దాల కాలం సోషలిస్టు నియంతృత్వ పాలనలో ఉండాలని కూడా సుభాష్ చంద్రబోస్ అభిప్రాయం.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

ఈ సమయంలో సుభాష్ చంద్రబోస్ అనేక మంది (బ్రిటిష్ లేబర్) పార్టీ నాయకులను కలిసి తన అభిప్రాయాలను తెలియజేశాడు. అయితే అధికారంలో ఉన్న కన్సర్వేటివ్ పార్టీ నాయకులెవరూ సుభాష్ చంద్రబోస్ తో సమావేశానికి అంగీకరించలేదు. తర్వాత కాలంలో అట్లీ నాయకత్వంలోని లేబర్ పార్టీ ప్రభుత్వం కాలంలో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.

భారత జాతీయ సైన్యం :-

భారత జాతీయ సైన్యాన్ని మోహన్ సింగ్ దేవ్ సెప్టెంబర్ 1942 లో సింగపూర్లో స్థాపించారు. 1943 లో సుభాష్ చంద్రబోస్ సైన్యంలో చేరారు. అదే సంవత్సరంలో సింగపూర్లో జరిగిన మీటింగ్‌లో రాష్ బిహారీ బోస్ చంద్రబోస్ సంస్థ పగ్గాలను సుభాష్ చంద్రబోస్‌కి అప్పగించారు. సుభాష్ చంద్రబోస్ పిలుపుతో చాలా మంది పౌర భర్తలు సైన్యంలో చేరడమే కాకుండా దానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సైన్యంలోని దళాలు ఆజాద్ హింద్ ప్రభుత్వాధీనంలో ఉండేవి.

అదృశ్యం మరియు అనుమానాస్పద మరణం:-

ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన దాని ప్రకారం సుభాష్ చంద్రబోస్ ఆగష్టు 18, 1945 లో తైవాన్ మీదుగా టోక్యోకి ప్రయాణిస్తుండగా విమాన ప్రమాదంలో మరణించారు. కానీ ఆయన శవం మాత్రం దొరకలేదు. అందువలన ఆయన బతికి ఉండే అవకాశం ఉందని అనేక కథనాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిలో ఒకటి సుభాష్ చంద్రబోస్ సోవియట్ యూనియన్‌కి బందీగా ఉండగా సైబీరియాలో మరణించాడని. బోస్ గారి

మరణం గురించి విచారించడానికి భారత ప్రభుత్వం చాలా కమిటీలను ఏర్పాటు చేసింది.

1956 మే నెలలో నలుగురు సభ్యులతో కూడిన షా నవాజ్ కమిటీ సుభాష్ చంద్రబోస్ మరణాన్ని గురించి విచారించడానికి జపాన్ వెళ్లింది. అప్పట్లో భారత్ తైవాన్ తో మంచి సంబంధాలు ఉండేవి కావు అందువలన వారు సహకరించలేదు. దాంతో అది ఆశించినంత ఫలితాలు ఇవ్వలేదు. కానీ 1999-2005 లో తిరిగి విచారణ చేపట్టిన ముఖర్జీ కమిషన్ తైవాన్ ప్రభుత్వంతో చేతులు కలిపి సుభాష్ చంద్రబోస్ ప్రయాణిస్తున్న ఏ విమానము అక్కడ కూలిపోలేదని నిర్ధారణకు వచ్చింది. అంతే కాకుండా అమెరికా ప్రభుత్వం కూడా ఇదే సమర్థిస్తూ ఈ కమిషన్‌కు తెలిపింది.

ముఖర్జీ కమిషను తన నివేదికను నవంబర్ 8, 2005 ప్రభుత్వానికి సమర్పించింది. కేంద్ర ప్రభుత్వం మే 17, 2006 లో పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఈ కమిషన్ నివేదిక ప్రకారం సుభాష్ చంద్రబోస్ విమాన ప్రమాదంలో చనిపోలేదని, రెంకోజి నిలయంలో ఉన్నది అతని చితాభస్మం కాదని తేలింది. అయితే భారత ప్రభుత్వం మాత్రం ముఖర్జీ కమిషన్ నివేదికను తిరస్కరించింది.

అపరిచిత సన్యాసి:-

1985 లో అయోధ్య దగ్గరలో ఉన్న ఫైజాబాదులో నివసించిన భగవాన్ జీ అనే సన్యాసి వేషంలో ఉన్నది సుభాష్ చంద్రబోస్ అని చాలా మంది నమ్మారు. భగవాన్ జీ మరణించిన తర్వాత అతని వస్తువులను ముఖర్జీ కమిషన్ పరిశీలించింది. స్పష్టమైన

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

భారతీయ భగవాన్ జీ, సుభాష్ చంద్రబోస్ ఒక్కరే అనే వాదనలను కొట్టివేసింది.

తర్వాత హిందుస్థాన్ టైమ్స్ మరో పలు ప్రైవేటు సంస్థలు నిర్వహించిన దర్యాప్తులో అది తప్పని తేలడంతో మళ్ళీ వివాదం మొదటికి వచ్చింది. నేటికీ భగవాన్ జీ జీవితం మరియు రహస్యం అంతుపట్టకుండా ఉన్నాయి.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

## గణతంత్ర దినోత్సవం - విశేషాలు

రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుని గణతంత్ర దినం. జరుపు... 26.1.1950 ప్రతి సంవత్సరం జనవరి 26 ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాము. 15 ఆగస్టు 1947లో స్వాతంత్ర్యము వచ్చినది. రాజ్యాంగం అమలులోకి వచ్చేంత వరకు బ్రిటిష్ చట్టాల ప్రకారమే మన పాలన సాగింది.

స్వాతంత్ర్యం తర్వాత మనం ఎలా పాలించుకోవాలి అన్నది నిర్ణయించుకునేందుకు రాజ్యాంగం అవసరమని ఆలోచనలు వచ్చాయి. 1914లో గోపాలకృష్ణ గోఖలే రాజ్యాంగం ఆవశ్యకతను తెలియచేసి ప్రస్తావించారు. 1934లో కమ్యూనిస్టు నాయకుడు ఎం.ఎన్.రాయ్ రాజ్యాంగ పరిషత్ ఆవశ్యకతను తెలిపారు. 1935లో భారత జాతీయ కాంగ్రెస్ కూడా రాజ్యాంగం కావాలని డిమాండ్ చేసింది. 1940లో రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది. 1946లో మొట్టమొదటిగా రాజ్యాంగ పరిషత్ ఎన్నికలు జరిగాయి. రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్య మొత్తం 389. వీరిలో 292 మంది రాష్ట్రాల నుండి, 93 మంది సంస్థానాల నుండి ఎన్నిక అయ్యారు. నలుగురు చీఫ్ కమీషనర్ ప్రావిన్స్ ఢిల్లీ, అజ్మీర్, కూర్గ్, బ్రిటిష్ బలూచిస్తాన్ నుండి ఎన్నికయ్యారు. ఆగస్టులో ఎన్నికలు పూర్తి అయ్యాయి. కాంగ్రెస్ 208 స్థానాలను, ముస్లిం లీగ్ 73 స్థానాలు గెలుచుకున్నాయి. అప్పుడు కాంగ్రెస్‌తో విభేదించి ముస్లిం లీగ్ తప్పుకుని వేరే రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేసుకుంది.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

395 అధికరణాలు, 22 భాగాలు, 8 షెడ్యూళ్ళతో రాజ్యాంగం 26.1 1950 న అమలులోకి వచ్చింది. అనంతరం కాలానుగుణంగా జరిగిన మార్పులతో ప్రస్తుతం 457 నిబంధనలతో 25 భాగాలతో 12 షెడ్యూళ్ళతో ఉంది. లిఖిత ప్రపంచ రాజ్యాంగాలలో ప్రథమంలో మనది పెద్దది.

గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహం నడుమ నిర్వహించుకుంటారు. ఈ రోజు భారత రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సైనిక గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ ఉత్సవంలో వీర సాహసాలకు చిహ్నంగా అనేక రకాల ప్రదర్శనలు జరుపుతారు. వివిధ రాష్ట్రాల, శాఖల ప్రాధాన్యతలను తెలిపే శకటాల ప్రదర్శన జరుగుతుంది. ఇదే సందర్భంలో వీరులకు ఇచ్చే సైనిక (శౌర్య) పురస్కారాలు, పౌర పురస్కారాలు భారతరత్న, పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ ప్రదానం చేస్తారు. ఈ రోజు సాహస బాలలకు అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ 1976 నుంచి రాజ్యాంగ దినోత్సవానికి ఇతర దేశాల ప్రముఖులను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్నారు. ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవ ముఖ్య అతిథి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మాక్రాన్.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

D. pavan kumar 25
Roll No:- 04
2nd B.Sc (M.P.C)

# మహాత్మా గాంధీ

భారతదేశ జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధులు.

మోహన్ దాస్ కరంచంద్ గాంధీ
(అక్టోబరు 2, 1869 - జనవరి 30, 1948)

ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మిన సిద్ధాంతములు. హింస నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేతఊతకర్ర పట్టి, మాల పడికి, మురికి వాడలు సుఖం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటాడు.

మోహన్ దాస్ కరంచంద్ గాంధీ " 1869 అక్టోబరు 2 వ తేదిన (శుక్ల నామ సంవత్సరం భాద్రపద బహుళ ద్వాదశి శనివారం) గుజరాత్‌లోని పోర్ బందర్లో ఒక సాంప్రదాయ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి పేరు కరంచంద్ గాంధీ. తల్లి పుతలీ బాయి. వారిది ఆచారములు బాగా పాటించే సభ్య కుటుంబము. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ కాస్త నిదానముగా ఉండే బాలుడు. చిన్నతనమునుండి అబద్ధాలు చెప్పే పరిస్థితులకు దూరముగా ఉండేవాడు ప్రయత్నము చేసేవాడు. 13 ఏండ్ల వయసులో అప్పటి ఆచారము ప్రకారము కస్తూరిబాయితో వివాహము జరిగింది. వారికి నలుగురు పిల్లలు (హరిలాల్ గాంధీ, మణిలాల్ గాంధీ,

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

రామదాస్ గాంధీ , దేవదాస్ గాంధీ). చదువులో గాంధీ మధ్యస్థ

విద్యార్థి. పోర్ బందర్ లోను, రాజ్ కోట్ లోను అతను చదువు

కొనసాగింది. 19 సంవత్సరాల వయసులో (1888 లో) న్యాయశాస్త్ర

విద్యాభ్యాసానికి గాంధీ ఇంగ్లాండు వెళ్ళాడు. తల్లికిచ్చిన మాట

ప్రకారము అతను మాంసానికి మద్యానికి దూరంగా, స్త్రీ సాంగత్యా

-నికి దూరంగా ఉన్నాడు. అతనికి బెర్నార్డ్ షా వంటి ఫేబియన్ల

పరిచయం ఏర్పడింది. అనేక మతాల పవిత్ర గ్రంథాలను చదివా

రు ఈ కాలములోనే అతని చదువు, వ్యక్తిత్వము, ఆలోచనా సరళి

రూపు దిద్దుకున్నాయి. 1891లో అతను ఉత్తీర్ణుడయ్యాడు.

బొంబాయిలోనూ రాజ్ కోటలోనూ అతను చేపట్టిన న్యాయవాద

వృత్తి అంతగా రాణించలేదు. 1893లో దక్షిణాఫ్రికా లోని నాటల్

ఒక న్యాయవాద (లా) కంపెనీలో సంవత్సరము కాంట్రాక్టు

లభించింది.

దక్షిణా ఆఫ్రికా ప్రవాసము

ఒక సంవత్సరము పనిమీద వెళ్ళిన గాంధీ,

దక్షిణాఫ్రికాలో 21 సంవత్సరము (1893 నుండి 1914) గడిపాడు

కేవలం తెల్లవాడు కానందువల్ల రైలు బండి మొదటి తరగ

-తి నుంచి నెట్టి వేయుడం, హోటళ్ళలోనూ రానివ్వకపోవడం వంటి జా

-తి వివక్షలు అతనికి సమాజంలోని అన్యాయాలను కళ్ళకు

కట్టినట్లు చూపాయి. వాటిని ఎదుర్కోవలసిన బాధ్యతను గ్రహిం

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

...యురాజని వేరొండే పటిమను అతను నిదానంగా పెంచుకున్నాడు
గాంధీ నాయకత్వ పటిమ వృద్ధి చెందడానికి, అతని ఆలోచనా సరళి
పరిపక్వము కావడానికి, రాజకీయ విధివిధానాలు రూపు
దిద్దుకోవడానికి ఇది చాలా ముఖ్యమైన సమయము. ఒకేవిధమూ
భారతదేశంలో నాయకత్వంనకు ఇక్కడే బీజాలు మొలకెత్తాయి
భారతీయుల అభిప్రాయాలను కూడగట్టుకుంటూ, అన్యాయాలపట్ల
వారిని జాగరూకులను చేయడమూ అతను చేసిన మొదటి
పని. 1894 లో భారతీయుల ఓటు హక్కును కాలరాచే
ఒక బిల్లును అతను తీవ్రంగా వ్యతిరేకించాడు. బిల్లు ఆగలేదు
గాని, అతను బాగా జనాదరణ సంపాదించాడు.

ఇండియన్ ఒపీనియన్ అనే పత్రికను అతను ప్రారంభించాడు.
సత్యాగ్రహం అనే పోరాటం ప్రారంభించిన ఈ కాలంలోనే అతను
...ములు చేసాడు. ఇది అతనికి కేవలం పని సాధించుటనే
...యుధం కాదు. నిజాయితీ, అహింస, సౌభ్రాతృత్వము అనే సుగుణాలతో
కూడిన జీవితం గడపడంలో ఇది ఒక పరిపూర్ణ భాగము.
గనులలోని భారతీయ కార్మికులను జరుగుతున్న అన్యాయాలను
ప్రతిఘటించడానికి అతను మొదలుపెట్టిన సత్యాగ్రహము 7
సంవత్సరములు సాగింది. 1913 లో (పదా) వేలాది కార్మికులు
గనులలో కష్టనష్టాలు అనుభవించారు. చివరకు దక్షిణాఫ్రికా

కానీ గాంధీకి బ్రిటీష్ వారిపై ద్వేషం లేదు. వారి న్యాయమైన విధానాలను అతను సమర్థించాడు. బోయర్ యుద్ధకాలంలో (1899-1902) అతను తన సేవలను ఇచ్చి, వైద్యసేవా కార్యక్రమాలలో నిమగ్నమైనాడు. ప్రభుత్వము అతని సేవలను గుర్తించి, పతకంతో సత్కరించింది. ఈ కాలంలో అనేక గ్రంథాలు చదవడం వలన, సమాజాన్ని అధ్యయనం చేయడం వల్ల అతని తత్వము వాటితో పరిణతి చెందింది. లియో టాల్‌స్టాయ్ రాసిన ది కింగ్‌డమ్ ఆఫ్ గాడ్ ఈజ్ విదిన్ యు, రస్కిన్ రాసిన అన్‌టు దిస్ లాస్ట్ అనే గ్రంథాలను అతన్ని బాగా ప్రభావితం చేశాయి. గీతా పఠనం వల్ల అతనికి ఆత్మజ్ఞా ప్రాముఖ్యత, నిష్కామ కర్మ విధానమూ వంటబట్టాయి. అన్ని మతాలూ దాదాపు ఒకే విషయాన్ని బోధిస్తున్నాయని కూడా అతను గ్రహించాడు.

దక్షిణాఫ్రికాలో 'ఫీనిక్స్ ఫార్మ్', 'టాల్‌స్టాయ్ ఫార్మ్'ల అతను సామాజిక విధానాన్ని, ఆధ్యాత్మికతాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేశాడు. ఇక్కడ వ్యక్తులు స్వచ్ఛందంగా సేవా సాదా జీవితం గడిపేవారు కోరికలను తక్కువ చేయడమూ, ఉన్నదేదో నలుగురూ పంచుకోవడమూ, ప్రతి ఒక్కరూ శ్రమించడ నా దృఢత్వమూ, ఆధ్యాత్మిక దృక్పథమూ ఈ జీవితంలో ప్రధా

భారత దేశములో పోరాటము ఆరంభదశ:-

భారత జాతీయ కాంగ్రెసు సమావేశాల్లో గాంధీ పాల్గొనేవాడు.
ప్రధాన నేతలలో ఒకరైన గోపాలకృష్ణ గోఖలే గాంధీకి
పరిచయం చేసాడు. బీహారు లోని బాగా వెనుకబడిన చంపారన్
జిల్లాలో తెల్లదొరలు, వారి కామందులూ ఆహార పంటలు మాని,
నీలిమందు వంటి వాణిజ్య పంటలు పండించమని రైతులను
బలవంతపెట్టేవారు. పండిన పంటకు చాలీచాలని మూల్యాన్ని
ఇచ్చేవారు. 1918 లో చంపారన్, ఖేడా సత్యాగ్రహాలు
ఈ కార్యక్రమంలో ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లభభాయ్
పటేల్ గాంధీకి కుడిభుజంగా నిలిచాడు. అతని నాయకత్వంలో
ఖేడా ప్రజలు సర్కారు దౌర్జన్యాలకు ఎదురునిలిచి
పన్నులు తిరిగి పొందారు. 1919 ఏప్రిల్ 13 న పంజాబులోని అమృతసర్
లో, జలియన్ వాలా బాగ్ లో సామాన్య జనులపై జరిగిన
కాల్పుల మారణకాండలో 400 మంది భారతీయులు మరణించారు.
1921లో భారత జాతీయ కాంగ్రెసుకు పునర్వ్యవస్థీకరించబడి.

"సమాజ దురాచార నిర్మూలన" - గాంధీ

గాంధీ దృష్టిలో స్వాతంత్ర్యము అంటే పరిపూర్ణమైన వ్యక్తి
స్వరాజ్యానికి ఆధారం. అంటరానితనమును నిర్మూలించాలి, మహిళలు
ఖద్దరు, హిందూ ముస్లిములు తగువులాడుకోవడంలో
అర్థం లేదు. 1922 లో రెండు సంవత్సరాలు జైలులో గడిపాడు.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

1927 లో సైమన్ కమిషన్ను "స్వతంత్ర ప్రతిపత్తి" తెలంగాణ ఆమోదించుకోనాడు. 1929 డిసెంబర్ 31 న లాహోరులో భారత స్వతంత్ర పతాకం ఎగరవేయడం జరిగింది. 1930 జనవరి 26 న స్వాతంత్ర్య పతాకం ఎగరవేయడం జరిగింది. 1930 జనవరి 26 న స్వాతంత్ర్య దినంగా ప్రకటించాడు.

విజయవాడ పర్యటన:-

సత్యాగ్రహంలో పాల్గొనని దేశమంతా పర్యటిస్తూ 1919 ఏప్రిల్ లో మొదటిసారిగా విజయవాడలో ఉపన్యసించాడు. దీని వలన తెలుగు వారికి గొప్ప చైతన్యమొచ్చింది. కొ. బు కేసరి లాంటి వారి జీవిత శైలిలో పెద్దమార్పులు వచ్చాయి

క్విట్ ఇండియా ఉద్యమం:-

1942 ఆగష్టు 9 న గాంధీతో పాటు మొత్తం కాంగ్రెసు కార్యవర్గం అరెస్టయ్యింది. గాంధీ రెండేళ్ళు పూనా జైలులో గడిపారు ఈ సమయంలో అతని కార్యదర్శి మహదేవ్ దేశాయ్ మరణించారు అతని సహధర్మచారిణి కస్తూరిబాయి. 18 నెలల కారాగా వాసం తరువాత ఆరోగ్యం క్షీణించి మరణించింది. 1944లో విడుదల చేశారు. యుద్ధము తరువాత ఇతర నాయకుల లక్షమందికి పైగా విడుదల చేశారు.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

స్వాతంత్ర్య సాధన, దేశ విభజన :-

1946 లో స్పష్టమైన బ్రిటిష్ క్యాబినెట్ మిషన్ ప్రతిపాదన చేయ వచ్చింది. కాని ఈ ప్రతిపాదనను ఎట్టిపరిస్థితులలోను అంగీకరించ గాంధీజీ పట్టుపట్టాడు. ముస్లిమ్ మెజారిటీ ప్రాంతాలు ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వాలనే ఆలోచన దేశవిభజన నాంది అని ప్రతిపత్తి ఇవ్వాలనే ఆలోచన దేశవిభజనకు నాంది అని గాంధీజీ భయం. నెహ్రూ, సర్దార్ పటేల్ ముస్లిమ్ లీగ చేరుతుందని అభిప్రాయ పడ్డారు. 1946 - 47 సమయంలో 5000 మంది హిందువు ఊచకోత అయ్యారు. ముస్లిం హిందూ మత విద్వేషాలు హెచ్చరిక అతన్ని మరింత తీరానికి గురిచేసాయి.

తన మీద హత్యాప్రయత్నం చేసిన వారి గురించి గాంధీ:-

1948లో జనవరి 20 న గాడ్సే బృందం గాంధీని హత్యచేయటా -నికి విఫలయత్నం చేసారు. అందులో వాళ్ళ అనుచరుడు మదన్‌లాల్ అరెస్టయ్యాడు. ఈ విషయం గాంధీకి తెలిసిన మీదట, మదన్‌లాల్‌ను ధైర్యం గల యువకుడు మెచ్చుకున్నారు.

మరణం:- <u>గాంధీ హత్య</u>

1948 జనవరి 30వ తేదీన "హేరామ్" అని తుదిశ్వాస విడిచారు. గాంధీజీ నాథూరాం గాడ్సే కాల్పు చంపబడ్డారు.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner